సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 09, మార్చి 2025 పేజీలు - 8



# సోమవారం ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభం

## జిల్లా కలెక్టర్ హనుమంతు రావు

భువనగిరి, మేజర్‌న్యూస్ : వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి కారణంగా ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిన విషయం విధితమే. కావునా ఈ నెల 10వ తేదిన ప్రజావాణి కార్యక్రమం యధా విధిగా నిర్వహించడం జరుగుతుందని భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి, వివిధ సమస్యల పై ఫిర్యాదులు ఇచ్చేందుకు యధావిధిగా సంప్రదించాలని తెలిపారు.

# ఘనంగా లక్ష పుష్పార్చన





భూదాన్‌పోచంపల్లి, మేజర్ న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని కనుముక్కల గ్రామంలో శ్రీ శ్రీ పద్మా వతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 22వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారికి లక్ష పుష్పార్చన కార్యక్రమం ఆలయ నిర్మాణ కర్త, చైర్మన్, మాజీ జడ్పిటిసి కోట మల్లారెడ్డి పుష్పలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా గ్రామంలోని మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వివిధ రకాల పుష్పాలతో స్వామివారికి లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు పాక నరసింహ యాదవ్, అధ్యక్షులు కోట అంజిరెడ్డి, గట్టు పాండురంగారెడ్డి, రంగ మధు, నూకల లింగస్వామి యాదవ్, కోట భూపాల్ రెడ్డి, మట్టిపల్లి ఐలయ్య యాదవ్, వేణుగోపాల చారి, మంచాల నవీన్, నెలికంటి లింగస్వామి యాదవ్, దిలీప్, సత్తిరెడ్డి, కోట చంద్రారెడ్డి, వెంకటేష్, పురుషోత్తం రెడ్డి, లత, మంజుల, భార్గవి, పారిజాత మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్గొండ జిల్లాలో వేసవిలో తాగు, సాగు నీరు, విద్యుత్ ఇబ్బందులు లేకుండా చూడాలి

### ఎకరం పొలం ఎండిపోకుండా ఆయకట్టు చివరి వరకు సాగునీరు అందించి పంటలను కాపాడాలి

### వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరావు






**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఈ వేసవిలో తాగునీరు, సాగునీరు, విద్యుత్‌కు ఇబ్బందులు రాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయంతో చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ,నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. శనివారం నల్గొండ కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్లో ఉమ్మడి నల్గొండ జిల్లా తాగునీరు, ఇరిగేషన్, విద్యుత్ అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశానికి అయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా, అలాగే పంటలు ఎండిపోకుండా, విద్యుత్ సరఫరా నిరంతరం కొన సాగే విధంగా సంబంధిత శాఖల సీనియర్ అధికారులు మొదలుకొని కిందిస్థాయి అధికారుల వరకు అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయి అధికారులందరూ క్షేత్రాలు క్షేత్రస్థాయిలోనే ఉండి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ అధికారులు ప్రజలకు తాగునీటి ఇబ్బంది ఏర్పడకుండా ఈఎన్‌సి స్థాయిలో పూర్తి దృష్టి సారించాలన్నారు. తక్షణ తాగునీటి సమస్యలను తీర్చేందుకు అవసరమైతే జిల్లా కలెక్టర్ల వద్ద నిధులు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి వెసులుబాటు కల్పిస్తామని, అలాగే ముఖ్యమంత్రితో చర్చించి శాసనసభ్యులకు ఎస్‌డిఎఫ్ కింద నిధులు ఇచ్చేలా చర్చిస్తామన్నారు. ఇరిగేషన్‌కి సంబంధించి ఒక ఎకరం పొలం ఎండిపోకుండా ఆయకట్టు చివరి వరకు సాగునీరు

మిగతా 2లో

# కన్నుల పండుగగా నారసింహుని కల్యాణం







యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్టలో యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి.కొండపైన ప్రధానాలయ పునర్నిర్మాణం అనంతరం మూడోసారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాత్రి ఆలయ మాడ వీధిలోని ప్రత్యేక కళ్యాణ మండపంలో స్వామిఅమ్మవార్ల తిరు కల్యాణ మహోత్సవం కన్నులపండుగగా జరిగింది.రాత్రి 8.45. గంటలకు ప్రారంభమైన కల్యాణ మహోత్సవం దాదాపు రెండు గంటల పాటు అంగ రంగ వైభవంగా జరిగింది. స్వామివారికి ప్రభుత్వం తరపున తిరు కల్యాణానికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.స్వామివారి కళ్యాణముకు భక్తు లు, స్థానికులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.దీంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. కల్యాణ మండపంలో స్వామిఅమ్మవార్లను అధిష్టింపజేసి కల్యాణ ఘట్టాన్ని అర్చకులు ఆరంభించారు. వేదపండితుల మంత్రో చ్ఛారణలు, వేదపారాయణాలు, మంగళవాయిద్యాల, కరతాళ ధ్వనుల మధ్య ముల్లోకాది దేవతలు చూస్తుండగా నరసింహస్వామివారు లక్ష్మీఅమ్మవారి మెడలో మాంగళ్యధారణ చేశారు. ఆ సమయంలో ఆలయ ప్రాంగణం “నమో నారసింహ, జై నారసింహ, గోవిందా” నామస్మరణతో మార్మోగింది.స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు వీఐపీలు స్వామివారి వైభవ కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. స్వామి అమ్మవార్ల కల్యాణ ఘట్టాన్ని తిలకించిన భక్తులు తమ జన్మ ధన్యమైందని భావిస్తూ ఆనందపరవశులైనారు. సమస్త దేవతలు, మహర్షులు, ప్రకృతిలోని ప్రాణకోటి మొత్తం ఈ కల్యాణ వేడుకను తనివితీరా వీక్షించి పరవశించారని వేదపండితులు భక్తులకు ప్రవచించారు. లోక కల్యాణం, జగత్ రక్షణ కోసం స్వామివారు లక్ష్మీదేవి మెడలో మంగళసూత్రధారణ గావించారని, స్వామివారి కరుణాకటాక్షములు అమ్మవారితో పాటు సమస్త లోకాలు సంతరిస్తాయని అర్చకులు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ ఆలయ అనువంశిక ధర్మకర్త బి నరసింహమూర్తి, ఆలయ ఈవో ఏ భాస్కరరావు, వీవీఐపీలు, వీఐపీలు, అధికారులు భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ డప్పుల ప్రదర్శన



తిరుమలగిరి, మేజర్ న్యూస్:- రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు 11శాతం రిజరేశ్వన్లు కల్పించి ,ఇద్దరు మాదిగ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తు తిరుమలగిరి చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ డప్పుల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కోర్డినేటర్ కందుకూరి సోమన్నమాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన షమీంఆక్తర్ ఆందించిన నివేదికలో ఉన్నలొపాలను సరిచేసి శాస్త్రీయంగా అద్యాయనం చేసి వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో మాదిగలకు 11శాతం రిజరేషన్లు కల్పించాలని,ఏబిసిడీ 4గ్రూపులుగా సామాజిక వెనుకబాటుతనం ఆదారంగా వర్గీకరించాలని,రాష్ట్ర క్యాబినెట్‌లో ఇద్దరు మాదిగ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు కడెం లింగయ్య,కొత్తగట్టు మల్లయ్య,జేరుఘొతుల యాదగిరి, కందుకూరి శ్రీను,కందుకూరి ప్రవీణ్ ,కొండగడప శ్రీనివాస్,తదితరులు పాల్గోన్నారు.

# పిఏసిఎస్ ఆద్వర్యంలో వడ్ల కొనుగోలు చేస్తాం

## - కొప్పుల నిరంజన్ రెడ్డి



అడ్డగూడూర్, మేజర్‌న్యూస్ : మండలంలో పిఏసిఎస్ ఆద్వర్యంలొ వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు ప్రతీ గింజను కొంటామని పిఏసిఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చిన్నపడిశాళ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలొ ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆరు పథకాలను అమలు చేస్తున్నారని, రైతులకు ఇచ్చిన మాటప్రకారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, ఆలేరు ఎమ్మెలే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో బిక్కేరు వాగులొ గోదావరి జలాలను తీసుకవచ్చిన ఘనత వారికే దక్కుతుందని అన్నారు. ఏడు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన ప్రతీగింజను కొంటాం అని అన్నారు.కోపరేట్ బ్యాంకుల ద్వార క్రాఫ్‌లోన్లు, విత్తనలు ,ఎరువులు కొరత లేకుండా తగిన చర్యలు తిసుకుంటున్నామని అన్నారు. రైతులకు రుణ మాఫి చేసి రైతుల పక్షపాతి కాంగ్రేస్ పార్టి అని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి గ్రామ శాఖ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, ననుబోతు సమ్మయ్య, అంబటి సమ్మయ్య,సీనియర్ నాయకులు రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని గడ్డిపల్లి జడ్‌పిహెచ్‌ఎస్ 1992-1993 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్ధులు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అపోలో హాస్పటల్ (జూబ్లీహిల్స్) వారిచే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్లు కర్ణాకర్, సుమాల్ ప్రేమ్, శ్రీనివాస్,సునందనలు ప్రజలకు గుండె,ఎముకలు, గైనకాలజీకి సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్ధులు సైదులు,రమేష్, నాగేశ్వరరావు,గురుమూర్తి, మధుబాబు,సైదులు,సుజాత,పద్మ పాల్గొన్నారు.



### ఎన్నికల్లో ప్రజలకిచ్చిన

# హామీలను అమలు చేసేంత వరకు బిఆర్ఎస్ పోరాటం

## - బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు బిఆర్ఎస్ పోరాటం చేస్తుందని బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా మహిళలకు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. వంద రోజుల్లో ఎన్నికల హామీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం 16 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యమని ఆయన విమర్శించారు. అభయహస్తం పథ కం కింద ప్రతి మహిళకు రూ.2500 లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందన్నారు. రైతుబంధు కోసం మాజీ సిఎం కేసీఆర్ రూ.6500 కోట్ల నిధులను కేటాయిస్తే ఎన్నికల కోడ్‌తో నిలుపుదల చేశారని, ఆ డబ్బు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క క్యాబిన్‌లో 250 మంది కాంట్రాక్టర్లు బిల్లులు రాక ధర్నా చేశారని పేర్కొన్నారు.బిల్లులు పాస్ కావాలంటే విక్రమార్క సతీమణికి 20 నుండి 30 శాతం పర్సంటేజీ ఇస్తేనే బిల్లులు చెల్లిస్తున్నారన్నారు. కాంట్రాక్టర్ మెగా కృష్ణారెడ్డిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని జలమండలి ఎండికి సిఫారసు చేసినప్పటికి అమలు చేయకుండా అవినీతికి పాల్పడ్డాంని విమర్శించారు. ధాన్యం, బియ్యం కొనుగోలులో అవినీతి, అక్రమాలు జరిగాయి అన్నారు. ఏపి సిఎం చంద్రబాబునాయుడు గోదావరి,కృష్ణా జలాలను తరలించుకపోతుంటే నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మౌనంగా ఉంటున్నారని ఆరోపించారు. చంద్రబాబుకు సిఎం రేవంత్‌రెడ్డి కీలు బొమ్మగా ఉన్నారన్నారు. తెలంగాణలో చంద్రబాబునాయుడు చేసే కుట్రలకు రేవంత్‌రెడ్డి సహకరిస్తున్నారని ఆరోపించారు. ఆదానితో రేవంత్‌రెడ్డి దోస్తానా ఉందని, రూ.12,500 కోట్ల రూపాయలతో రెండు సిమెంట్ ఫ్యాక్టరీలు పెట్టించారన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. కాం గ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని, కాంగ్రెస్‌ను గద్దె దింపడం ఖాయమన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ ఎంపిపి లక్కమల్ల జ్యోతిని శాలువాతో నరసింహారెడ్డి సన్మానించారు.కార్యక్రమంలో డిసిసిబి డైరక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, పాలకవీడు మండల అధ్యక్షులు కిష్టపాటి అంజిరెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ మార్కండేయ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇంజమూరి రాములు, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు సైదులు, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జిబ్లక్ పల్లి గ్రామంలో చైతన్య గ్రామర్ స్కూల్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ పంతంగి భాస్కరా చారి, ఇంచార్జి శ్రవణ్ కుమార్, ఉపాధ్యాయనీలు జ్యోతి, రుక్మిణి, కళ్యాణి, పద్మ, సుజాత, సరిత, వనిత, మనీష, లావణ్య, అఖిల విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.



# తాగు, సాగు నీరు, విద్యుత్ ఇబ్బందులు లేకుండా చూడాలి

(మొదటిపేజీ తరువాయి)

అందించి పంటలు కాపాడాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు కాలువలపై పర్యటించాలని, అలాగే వ్యవసాయ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో తిరిగి ఎప్పటికప్పుడు నీటి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టుల కింద ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని సరైన విధంగా పర్యవేక్షణ చేసి అందరికీ వచ్చేలా చూడాలని చెప్పారు. మిషన్ భగీరథ ఈఎన్ సి.కృపాకర్ రెడ్డి, ఇరిగేషన్ ఈఎన్ సి.హరిలాల్, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, ఆయా విషయాలపై జరిగిన చర్చ సందర్భంగా వివరాలను తెలియజేశారు. జిల్లా ఎస్ ఎస్పీ శరత్చంద్ర పవర్, అడిషనల్ కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌తో పాటు, జిల్లా అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా ఏర్పుల కామేశ్వర్

నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణంలో జరిగిన మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ సమావేశంలో మాదిగ అడ్వకేట్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా ఏర్పుల కామేశ్వర్ ఎన్నుకొని నియామక పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో మాదిగ అడ్వకేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము ప్రవీణ్ జనరల్ సెక్రెటరీ సిహెచ్ బిక్షపతి ఉపాధ్యక్షులు పోలే విష్ణు కార్యవర్గ సభ్యులు పి.నాగయ్య టి.కొమురయ్య పాల్గొన్నారు. నల్లగొండ మాదిగ అడ్వకేట్ అసోసియేషన్ సభ్యులు మంద నగేష్ బర్రె సైదులు, బరిగల నగేష్ కట్టెల శివకుమార్ ,మామిడి వెంకటయ్య దున్న లింగస్వామి పాల్గొన్నారు నా యొక్క నియామకానికి కృషిచేసిన మాదిగ అడ్వకేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొమ్ము ప్రవీణ్ నల్గొండ మాదిగ అడ్వకేట్ అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# కార్మికుల శ్రమ దోపిడీ చేయిస్తున్న యాజమాన్యాలు

## - దాసరి పాండు

భువనగిరి, మేజర్‌న్యూస్ : కార్మికుల శ్రమ దోపిడీ చేయిస్తున్న యాజమాన్యాలు అధికారులు పట్టించుకోని ప్రభుత్వాలు అని దాసరి పాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు అన్నారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణ సమీపంలోని ఇండస్ట్రీ ఏరియాలోని పరిశ్రమలను, అందులో పని చేస్తున్న కార్మికులను పరిశీలించి ప్రైవేటు కంపెనీ యాజమాన్యాలు కార్మికులకు తక్కువ వేతనాలు చెల్లిస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని అధికారులు ప్రభుత్వ ప్రభుత్వాలు అధికారులు పట్టించుకోవడంలేదని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ భువనగిరి పట్టణ పరిధిలో ఉన్న ఇండస్ట్రీ ఏరియాలో పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉన్నాయని, యాజమాన్యాలు తక్కువ వేతనాలు చెల్లిస్తూ, కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని, ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకొచ్చి కంపెనీ పరిసరాల లోనే నివాసం ఉంచుకుంటూ, ఎలాంటి కార్మిక చట్టాలు అమలు చేయకుండ, కనీస సౌకర్యాలు కల్పించకుండ, అదనపు గంటలు పనిచేయుచుకుంటూ, ఎలాంటి కార్మిక చట్ట లాభాలు గడిస్తున్నారని ప్రభుత్వ అధికారులు, లేబర్ అధికారులు జిల్లా కేంద్రమైనలో కళ్ళు ఉండి చూడనట్టుగా విహరిస్తున్నారని, వెంటనే ఇండస్ట్రీ ఏరియాలో కార్మికులకు కార్మిక చట్టాలు అమలు చేయకుండా శ్రమ దోపిడీకి గురి చేస్తున్నా యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ నాయకులు పులేందర్, రమేష్, గణేష్, ఐలేష్, వెంకయ్య కొమురయ్య, లక్ష్మీ,ఎల్లమ్మ, పుల్లమ్మ, హేమలత, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

# ప్రతిజ్ఞ దివాస్‌ను జయప్రదం చేయండి

వలిగొండ, మేజర్‌న్యూస్ : నేడు హైదరాబాద్ ట్యాంక్ బండ్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగే ప్రతిజ్ఞ దివాస్ కార్యక్రమాన్ని తెలంగాణ ఉద్యమకారులంతా హాజరై జయప్రదం చేయాలని ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2011 మార్చి 10న మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక ఘట్టమైన మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేసి తెలంగాణ సాధన ఉద్యమాన్ని అనేక మెట్ల లెక్కించిన గొప్ప ఉద్యమమని వారు అన్నారు. గత ఏడు సంవత్సరాల డాక్టర్ చీమ శ్రీనివాస్ పోరాట కృషి ఫలితంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల ప్రణాళికలో ఉద్యమకారులను గుర్తించి ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం, మరియు 25 వేల రూపాయల పెన్షన్ ఇస్తామని ప్రకటించారన్నారు. కావున ఉద్యమకారులకు ఇచ్చిన హామీ రేవంత్ రెడ్డి అమలు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## మాజీ జెడ్పిటీసీ గోళి ప్రణీతపింగల్ రెడ్డి



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః దేశ అభివృద్ధిలో మహిళ పాత్ర కీలకమని మాజీ జెడ్పిటీసీ గోళి ప్రణీతపింగల్ రెడ్డి అన్నారు.శనివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గోళి ప్రణీతపింగల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామపంచాయతీ మహిళా కార్మికులకు, అంగన్వాడీ ఆయమ్మలు, ఆశావర్కర్స్, ఏఎన్ఎమ్‌లను శాలువతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజ అభివృద్ధిలో తమదైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు.పురుషులతో పోటిపడి ప్రతి రంగంలో ముందుంటున్నారని అన్నారు.మహిళలకు కాంగ్రెస్ పార్టీ మంచి గుర్తింపు ఇచ్చిందని,గ్రామస్థాయి నుండి దేశ స్థాయి వరకు మహిళలకు మరిన్ని పదవులు ఇచ్చి గౌరవాన్ని తెచ్చిపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలిపారు.ప్రభుత్వం అందించే పథకాలను సద్విని యోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అవరోధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి,మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్ ,సింగిల్‌విండో డైరెక్టర్ పంజాల సత్తయ్య గౌడ్, మాజీ వార్డు సభ్యులు బెండ ప్రవీన్, సామల వేణు,రొడ్డ శ్రీనివాస్,మంగ లింగేష్,టంటం రఘు,గోరుకంటి నరేష్, మహేష్,పంజాల లాలయ్య గౌడ్,మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓవల్‌దాస్ శివయ్య,పొట్ట సత్యనారాయణ, పొట్ట వెంకటేష్,రాళ్లబండి మహేష్,నెల్లుట్ల సుధాకర్,బింగి జంగయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొలను నిఖిల్ రెడ్డి,పట్టణ యూత్ అధ్యక్షులు ఉప్పలాంచి శ్రీకాంత్,పంజాల వేణు,కట్ట వినోద్, పొట్ట శరత్, పంజాల సదానంద్ గౌడ్,అచ్చయ్య,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు, వాహనదారుకలు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి

బీబీనగర్, మేజర్‌న్యూస్ ః బీబీనగర్ నుండి హైదరాబాద్ వెళ్లే బస్సులు నిలుపే బస్సు స్టాప్ ప్రాంగణం ఇటీవల టోల్ ప్లాజా యాజమాన్యం తొలగించారని దీని వలన ప్రయాణికులు,కాలేజీ విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి అన్నారు.స్థిర ప్రాంగణం నిర్మించే వరకు ప్రత్యామ్నాయ బస్‌స్టాప్ ఏర్పాటు చేయాలని,టోల్ ప్లాజా నుండి తహసీల్దార్ కార్యాలయం సర్విస్ రోడ్డులో ఇరువైపుల చెట్లు విపరీతంగా పెరిగి వాహనదారులకు ఇబ్బందిగా మారాయని వెంటనే చెట్లను తొలగించే చ ర్యలు తీసుకోవాలని అన్నారు.అదేవిధంగా టోల్‌ప్లాజా నుండి ఎయిమ్స్ వరకు సర్వీసు రోడ్డు వెంబడి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ మేరకు శనివారం పట్టణ కాంగ్రెస్ నాయకులతో కలిసి టోల్ ప్లాజా యాజమాన్యానికి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ పంజాల సత్తయ్య గౌడ్,మాజీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,నారగోని మహేష్ గౌడ్,మాజీ వార్డు సభ్యులు బెండ ప్రవీన్,సామల వేణు,రొడ్డ శ్రీనివాస్,మంగ లింగేష్,టంటం రఘు, గోరుకంటి నరేష్,మహేష్,నర్సింహ రెడ్డి, యూత్ పట్టణ అధ్యక్షులు ఉప్పలాంచి శ్రీకాంత్, పంజాల సదానంద్ గౌడ్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : నేరడుగొమ్ము మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని శనివారం ఉదయం గుట్ట మీదికి ప్రవేశం జరిపామని ఆలయ పూజారి గొట్టిముక్కల గణేష్ శర్మ తెలిపారు. అదే విధంగా శనివారం రాత్రి స్వామి వారి కళ్యాణం. ఆదివారం రుద్రాభిషేకం, గణపతి హెూమం. సోమవారం రుద్రాభిషేకం, రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు. మంగళవారం ఉదయం రథోత్సవం (తేరు), రుద్రాభిషేకం స్వామివారి ఊరేగింపు ఉంటుందని తెలిపారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని మనవి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ పూజారి గొట్టి ముక్కల గణేష్ శర్మ, మాజీ ఎంపిటిసి గిరి యాదయ్య గౌడ్, గడ్డం బిక్షమయ్య, శ్రీరామదాసు కృష్ణ చారి, జెల్ల బాలయ్య, వరికుప్పల వెంకటయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుంది

## ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేణారెడ్డి

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, సూర్యాపేట మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నారని కొనియాడారు. చట్టసభల్లో మహిళలకు ప్రాధాన్యత పెరగాలని మంచి ఉద్దేశ్యంతో సోనియాగాంధీ పార్లమెంట్ మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకురావాలని ప్రయత్నించగా బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందని ధ్వజమెత్తారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వివిధ విభాగాలలో సేవలందిస్తున్నటువంటి పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ శ్రావ్య సుధీర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పద్మ, ప్రధాన కార్యదర్శి దివ్య పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్.శ్రావ్యకు సన్మానం

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు సంకరమద్ది శ్రావ్య సుధీర్ రెడ్డి దంపతులను, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, కొప్పుల వేణారెడ్డిలు ఆమెను ఘనంగా సన్మానించారు.

# రామాలయం పునర్‌నిర్మాణానికి ఒక లక్షా 20 వేల విరాళం అందచేత

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పట్టణ పరిధిలోని గోవిందాపురంలో నిర్మిస్తున్న రామాలయం పునర్‌నిర్మాణానికి మాజీ 9వ వార్డు కౌన్సిలర్ బొల్లెద్దు జైలుధనమ్మ దంపతులు లక్ష రూపాయలు,అనోదు సుజాతశ్రీనివాస్ దంపతులు రూ.10 వేలు,కామళ్ల క్రాంతిప్రసన్నకుమారి దంపతులు రూ.10 వేలు మొత్తం ఒక లక్షా 20 వేల రూపాయలను రామాలయం కమిటీ అధ్యక్షులు ఇట్టిమళ్ల శ్రీనివాస్‌కు శనివారం అందచేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రామాలయం పునర్ నిర్మాణానికి సహకారం అందిస్తున్న దాతలను ఆయన అభినందించారు.కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఇట్టిమళ్ల బెంజిమెన్, దాసరి రాంబాబు, ఊదరి రంజిత్,ముడుసుపాపారావు,పాశం కోటమ్మ, రాములు,కోలపూడి రాజేష్,వీసం భిక్షం,దాసరి ధనమూర్తి పాల్గొన్నారు.

# ముస్లింమత గురువులను సన్మానించిన ముస్లిం సోదరులు

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః స్థానిక ఉస్మానియా మజీద్‌లో పవిత్ర రంజాన్ మాసం పురసర్కించుకుని షబీనా నమాజ్ ద్వారా ఖురాన్ పాఠం పూర్తి చేసిన సందర్భంగా జల్సా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎం.డి అజీజ్‌పాషా,ముస్లిం సోదరులు ముస్లిం మత పెద్ద ముఫ్తీ మొహమ్మద్ గౌస్‌ద్దీన్,మౌలానా అబ్దుల్ ఖాదీర్‌సాహెబ్‌రషీద్‌లను పూలమాలలతో ఘనంగా సన్మానించారు.అనంతరం ముస్లింమత గురువులు మాట్లాడుతూ నెలవంక కనిపించగానే పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైందని,నెలరోజులు ముస్లిం సోదరులు, సోదరీమణులు అందరూ ఉపావాస దీక్షలు,పవిత్ర ఖురాన్ పఠనం,తరావి, షబీనా, నమాజ్,భక్తి శ్రద్ధలతో చే ట్టడం జరుగు తుందన్నారు.అల్లా దయలో క్రమశిక్షణ, శాంతి, సహనం, దానగుణంతో కఠోర ఉపవాస దీక్షలు కొనసాగుతున్నాయన్నారు.కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మొహమ్మద్ మఖసూద్ మౌలానా, జావీద్‌భాయ్, ఖాసీం,జిలానీ, రహీం, షఫీ,హానీ, జాంగిర్, జానీపాషా,సలావుద్దీన్, మోహిన్,షబ్బీర్, ఇమ్రాన్, రసూల్, జహీర్, అజార్, బాబా, యూసూఫ్, హాఫీజ్,అలీంలు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందచేత

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని గోపాలపురం గ్రామానికి చెందిన నందిగామ నరేందర్ ఈ నెల 4వ తేదీన ఒక్కమంతులగూడెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. శనివారం మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డిలు నరేందర్ కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేందర్ మృతి బాధాకరమని, కుటుంబాన్ని అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూరి బాబు, చీకూరి అంజయ్య,ఐఎన్‌టియూసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్యగౌడ్,మాజీ సర్పంచ్ సిద్దెల భిక్షం,చీకూరి రామయ్య, మాసంపల్లి సైదులు,కాల్వ వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సులువ చంద్రశేఖర్,తేజావత్ రవి నాయక్,తేజావత్ సైదులునాయక్, దగ్గుపాటి బాబురావు,కస్తాల సైదులు,చీకూరి సతీష్, మాదాసు గోపి,శశి,రెమిడాల నరసింహారావు, నందిగామ సుందరయ్య,నందిగామ వెంకటి పాల్గొన్నారు.

# లోక్ ఆదాలత్‌తో సత్వర న్యాయం

## – సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః లోక్ ఆదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవడం ద్వారా సత్వర న్యాయాన్ని పొందవచ్చని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ అన్నారు. జాతీయ మెగా లోక్‌ఆదాలత్‌ను పురస్కరించుకుని శనివారం స్థానిక న్యాయస్థానంలో జరిగిన కార్యక్రమంలో కక్షి దారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. లోక్ ఆదాలత్‌లో కేసులను రాజీ చేసుకోవడం వలన ఇరుపక్షాలు విజయం సాధించినట్లు అవుతుందని, ఇరుపక్షాల మధ్య స్నేహాపూర్వక సంబంధాలు బలపడతాయన్నారు. కోర్టులలో పెరుగుతున్న పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి లోక్ ఆదాలత్‌లే శరణ్యమన్నారు. లోక్‌ఆదాలత్‌లో 2862 క్రిమినల్ కేసులు, 11 సివిల్ కేసులలో కక్షిదారులు రాజీపడగా వాటిని న్యాయమూర్తి కొట్టివేశారు. కక్షిదారులు వివిధ బ్యాంకులకు చెల్లించవలసిన బకాయిల బాపతు రూ.90 వేలను ఆయా బ్యాంకులకు కక్షిదారులు చెల్లించారు. 2809 కేసులలో తమ నేరాలను అంగీకరించిన కక్షిదారులకు న్యాయమూర్తి రూ.3,73,300 లు జరిమానా విధంగా కక్షిదారులు ఆ మొత్తాన్ని న్యాయస్థానానికి చెల్లించారు. జరిమానా పైకాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు. కార్యక్రమంలో లోక్‌ఆదాలత్ సభ్యులు కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, కుక్కడపు బాలకృష్ణ, షేక్ సైదాహుస్సేన్, చక్రాల వెంకటేశ్వర్లు,కమతం నాగార్జున,సీనియర్, జూనియర్ న్యాయవాదులు,న్యాయశాఖ సిబ్బంది పానుగోతు సైదానాయక్,శ్యాంకుమార్,సుశీల, జ్ఞానయ్య,పోలీస్ సిబ్బంది,పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

దామరచర్ల,మేజర్‌న్యూస్ః విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని మండల విద్యుత్ అధికారి అబ్దుల్లా హాబీబ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. 33/11 కెవి సునావత్ తండా సబ్‌స్టేషన్ పరిధిలోగల కొండ్రపోల్ ఫీడర్ సునావత్ తండా ఫీడర్, రాంకీ ఫీడర్, కేశవాపురం ఫీడర్ల కింద ఉన్న గ్రామాలకు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగు తుందన్నారు.సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్ వర్క్ చేయడం జరుగుతుందన్నారు.విద్యుత్ సరఫరా అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

# వివాహ రిసెప్షన్‌కు హాజరైన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మాజీ వైస్ ఎంపీపీ దొంగరి శ్రీనివాస్ కుమారుని వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ లు హాజరై నూతన వధూవరులు వికాస్ సౌమ్యలను ఆశీర్వదించినారు. వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న నూతన దంపతులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపినారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, అరవపల్లి గుండగాని సోమేష్ గౌడ్, తిరుమలగిరి సంకేపల్లి రఘునందన్ రెడ్డి, జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్, బిజెపి నాయకులు జుట్టు కొండ సత్యనారాయణ, స్నేహితులు బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికుల శ్రమ దోపిడీ చేయిస్తున్న యాజమాన్యాలు

**- దాసరి పాండు**



భువనగిరి, మేజర్‌న్యూస్ : కార్మికుల శ్రమ దోపిడీ చేయిస్తున్న యాజమాన్యాలు అధికారులు పట్టించుకోని ప్రభుత్వాలు అని దాసరి పాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు అన్నారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణ సమీపంలోని ఇండస్ట్రీ ఏరియాలోని పరిశ్రమలను, అందులో పని చేస్తున్న కార్మికులను పరిశీలించి ప్రైవేటు కంపెనీ యాజమాన్యాలు కార్మికులకు తక్కువ వేతనాలు చెల్లిస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని అధికారులు ప్రభుత్వ ప్రభుత్వాలు అధికారులు పట్టించుకోవడంలేదని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. భువనగిరి పట్టణంలోని ఇండస్ట్రీ ఏరియాలో సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరి ఇండస్ట్రీ ఏరియాలో కార్మికుల సమస్యలు సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ భువనగిరి పట్టణ పరిధిలో ఉన్న ఇండస్ట్రీ ఏరియాలో పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉన్నాయని, యాజమాన్యాలు తక్కువ వేతనాలు చెల్లిస్తూ, కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని, ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకొచ్చి కంపెనీ పరిసరాల లోనే నివాసం ఉంచుకుంటూ, ఎలాంటి కార్మిక చట్టాలు అమలు చేయకుండ, కనీస సౌకర్యాలు కల్పించకుండ, అదనపు గంటలు పనిచేయుచుకుంటూ, ఎలాంటి కార్మిక చట్ట లాభాలు గడిస్తున్నారని ప్రభుత్వ అధికారులు,లేబర్ అధికారులు జిల్లా కేంద్రమైనలో కళ్ళు ఉండి చూడనట్టుగా విహరిస్తున్నారని, వెంటనే ఇండస్ట్రీ ఏరియాలో కార్మికులకు కార్మిక చట్టాలు అమలు చేయకుండా శ్రమ దోపిడీకి గురి చేస్తున్నా యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ నాయకులు పులేందర్, రమేష్, గణేష్, ఐలేష్, వెంకయ్య కొమురయ్య, లక్ష్మీ,ఎల్లమ్మ, పుల్లమ్మ, హేమలత, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో ముత్యాలమ్మ కాలనీ వాసులకు విద్యుత్ సమస్య ఉండి పలు ఇబ్బందులకు గురైన విషయాన్ని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ స్పందించి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే 25 కె.యు. ట్రాన్స్‌ఫార్మర్‌ను కాలనీవాసులకు మంజూరు చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కాకులవరం అశోక్ రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ అందుగుల ముత్యాలు,మాజీ ఉపసర్పంచ్ వనపర్తి యాదయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కూరంపల్లి జంగయ్య, సిలువేరు యాదయ్య, మామిడి అంజయ్య, గ్యార వెంకటేష్, అందుగుల అంజయ్య, పల్లెటి యాదయ్య, ముక్కం రాములు, కురంపల్లి మారయ్య, కురంపల్లిశ్రీనివాస్, అవంచాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే అసెంబ్లీలో 50 మంది మహిళా ఎమ్మెల్యేలే

**- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రాఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం నల్గొండ పట్టణంలోని వెంకటేశ్వర హోటల్ (బ్యాంకట్ హాల్లో) నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో 150 సీట్లు ఉంటే అందులో 50 మంది మహిళలే ఎమ్మెల్యేలుగా ఉంటారని అన్నారు. మహిళా బిల్లు కూడా త్వరలో అమలవుతుందని పేర్కొన్నారు. బీసీ కులగననతో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ వర్తిస్తుందని పేర్కొన్నారు. మహిళా సంక్షేమం కోసం తమ ప్రభుత్వం ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని స్పష్టం చేశారు. ఉచిత బస్సు సౌకర్యం, మహిళా సంఘాలకు క్యాంటీన్ల వంటి సౌకర్యం కల్పించిందన్నారు. అదేవిధంగా త్వరలో 1000 కొత్త ఆర్టీసీ బస్సుల మెయింటెనెన్స్ ను మహిళా సంఘాలకు అప్పగించి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. వీటిలో నల్గొండ జిల్లాలోని మహిళా సంఘాలకు 50 బస్సులను కేటాయించడం జరుగుతుందని స్పష్టం చేశారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మహిళా సంఘాలను లక్ష్యాధికారిని చేసిన విధంగా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ప్రత్యేక చొరవ తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఇంట్లో భర్తతో పాటు భార్య సమానంగా పనిచేస్తే ఆర్థిక అభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. దీంతో మన పిల్లలు కూడా ఆ దిశగా ముందడుగు వేస్తారని అన్నారు. ముఖ్యంగా మహిళల ఆశీర్వాదం, అభిమానంతో తాను ఈ స్థాయికి వచ్చానని అన్నారు. మీ రుణం తీర్చుకోవడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, మీ కష్ట సుఖాలలో పాలుపంచుకుంటానని తెలిపారు. నల్గొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. 550 కోట్లతో బైపాస్ రోడ్డు టెండర్లు ఖరారు అయ్యాయని పేర్కొన్నారు. భూములు కోల్పోయిన వారికి నష్టం వాటిల్లకుండా వారికి మార్కెట్ రేటు ప్రకారం పరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్, వరంగల్ ఎయిర్ ఫోర్ట్ పనులు ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. రైల్వే సమస్యలపై ఎయిర్ పోర్ట్‌లో ఆ శాఖ మంత్రిని ఈరోజు పలువురు మంత్రులతో కలిసి చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధికి, సమాజ పురోగతికి మహిళ పాత్ర ఎంతో కీలకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు ప్రత్యేక గౌరవం ఇచ్చే పార్టీ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు, కాంగ్రెస్ పార్టీ మహిళా శ్రేణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ మాజీ ప్రజా ప్రతినిధులను, మహిళ కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్, మాజీ జెడ్పీటిసి వంగూరి లక్ష్మయ్య, మహిళా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బ రూప అశోక్ సుందర్, రాష్ట్ర కార్యదర్శి ఎస్కే జాను, పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కందిమల్ల నాగమణి రెడ్డి, జిల్లా కార్యదర్శి లలిత, సదాలక్ష్మి, సంకు ధనలక్ష్మి, విజయలక్ష్మి, కంచర్ల మాధవి, జూలకంటి ధనలక్ష్మి, సూరెడ్డి సరస్వతి, స్వరూప రెడ్డి సౌజన్య, సుకన్య, నిర్మలాదేవి, సువర్ణ, పద్మ, గడిగ హిమబిందు, చిన్నాల అలివేలుతో పాటు పలువురు మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ కౌన్సిలర్లు, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# శ్రీరామ అలంకారము హనుమంత వాహన సేవలో దర్శనమిచ్చిన స్వామివారు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శనివారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజు ఉదయం శ్రీరామ అలంకారము హనుమంత వాహన సేవలో దర్శనమిచ్చిన స్వామి వారు తిరువీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు. లోక కల్యాణం కోసం స్వామివారు వివిధ అవతారాలు ఎత్తారని అర్చకులు ఉపదేశించారు. ప్రత్యేకంగా తెప్పించిన పూలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వజ్ర వైఢూర్యాల ధరించిన స్వామివారు ఆలయ తిరువీధులో ఊరేగుతూ దగదగ మెరిసిపోయాయి. స్వామివారిని అలంకరించిన ఆలయ ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు, యజ్ఞాచార్యులు వేద పండితులు, అర్చక బృందము, పారాయనీకులు అత్యంత వైభవముగా ఆలయ తిరువీధులలో ఊరేగించినారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు ఉప కార్యనిర్వాహణాధికారి, సహాయ కార్యనిర్వాహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

***శ్రీరామ అలంకారము హనుమంత వాహన సేవలో ప్రత్యేకత***

భగవానుడు దుష్ట శిక్షణ శిష్ట రక్షణార్థం అవతరించిన అవతారములలో లోకోత్తర కళ్యాణ గుణములతో మూర్తిభవించిన ధర్మమూర్తిగా అవతరించిన అవతారమే శ్రీరామ తారము, పుత్రునిగా, శిష్యునిగా, నృపాలుడిగా, సర్వ జనహితునిగా సత్యవాక్కు పరిపాలకునిగా, యుద్ధ కుశలుడిగా ఏకపత్నివతుడిగా శరణాగత వచ్చలుడిగా అనేక గుణాల సమాహార స్వరూపమే శ్రీరాముడు. రామసేన దురంధరుడు ప్రభుభక్తి పారాయణుడు, జల వీర్య తేజశాలి, భక్తాగ్రన్యుడు, చిరంజీవి, ఆరాధ్య చరిత్ర అనుమంతుడు శ్రీ స్వామి వారు ఆదర్శ పురుషోత్తముడిగా శ్రీరామ అలంకారములు భక్తులను దర్శన భాగ్యం కలిగించడం ఎంతో అపురూప మై యున్నది.

# సమాజంలో స్త్రీ పాత్రకి ప్రత్యేక స్తానం

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః సమాజంలో స్త్రీ పాత్రకి ప్రత్యేక స్థానం ఉందని, స్త్రీ లేనిదే ప్రపంచ మనుగడ సాధ్యం కాదని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని టౌన్‌హాల్‌లోని గ్రంథాలయంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కొత్తూరు క్రాంతికుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.గ్రంథాలయంలో ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేరవుతున్న మహిళా సోదరీమణుల సమక్షంలో కేక్‌కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి వారిని శాలువాతో సన్మానించారు.ఈసందర్భంగా మల్లిఖార్జున్‌రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్త్రీకి తగిన గుర్తింపు ఇచ్చి గౌరవించడం మన ధర్మమని తెలియజేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో శివ,యడవల్లి వీరబాబు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ :** స్త్రీ లేకపోతే సృష్టి లేదని బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, కో



కన్వీనర్ దాసరాజు జయరాజులు అన్నారు. శనివారం స్థానిక జ్యోతిబాపూలే భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మహిళలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీ ఎక్కడ గౌరవించబడుతుందో అక్కడ దేవతలు నివాసముంటారని, సమాజాన్ని కంటి పాపలా కాపాడే స్త్రీ మూర్తి అన్నారు. ప్రతి మహిళా ఆర్ధికంగా స్వయంగా సమృద్ధి చెందాలని, సమాజంలో గౌరవంగా బతకాలనే లక్ష్యంగా అహోర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహిళలు సుజాత,శారద,నాగమణి పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** మానవ జీవితంలో మహిళలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని జనసేన



పార్టీ నియోజకవర్గ ఇంచార్జి సరికొప్పుల నాగేశ్వర రావు అన్నారు.పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు ఆశా వర్కర్లను, వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మాంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది దేవతలను పూజించే మన దేశంలో మహిళలను దేవతల కోలవాలని,జనసేన పార్టీలో మహిళలకు ప్రత్యేకంగా వీర మహిళా విభాగాన్ని పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ప్రవేశపెట్టారని తెలియజేశారు.కార్యక్రమంలో సరికొప్పుల విజయలక్ష్మి, నాగేశ్వరరావు,కొమ్మరాజు శ్రీను,తిగుళ్ల సాయిచరణ్, అంజి, లీల, యమున, నాగమణి,వరలక్ష్మి,రవళి,రమణ,దేవి,శైలజ,ఆశా వర్కర్లు తులసి, సీత, సునిత,మంజుల, పావని, రాజ్యం,యశోద, విజయనిర్మల, గురవమ్మ పాల్గొన్నారు.

**దామచర్ల :** మహిళల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మాజీ ఎంపిపి ధీరావత్ నందినిరవితేజ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పంచాయతీ కార్యదర్శులు,కార్మికులకు జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండి అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో, ఎంపివో, అధికారులు పాల్గొన్నారు.

**మునగాల :** మునగాల మండలం పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఇందిరా అనాధ ఆశ్రమంలో శనివారం విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఈ సందర్భంగా మునగాల మండల మహిళ అధ్యక్షురాలు తాళ్లూరి ఉషారాణి కేక్ కట్ చేసిన అనంతరం అనాధాశ్రమంలో ఉన్న అనాధలకు మాతృ సంఘం తరఫున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహిళా అధ్యక్షురాలు తాళ్లూరి ఉషారాణి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడినప్పుడే చరిత్రను మార్చిన వారు



అవుతారని అన్నారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మహిళా దినోత్సవం అంటే ముందుగా గుర్తొచ్చేది అమ్మ అని, అమ్మను స్మరించుకోవడం చాలా ఆనందంగా ఉందని, మహిళా శక్తి గురించి మాటలు, పాటలు, పద్యాల రూపంలో చెప్పటం చాలా ఎమోషనల్ ఉన్నదని ఉన్నత స్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరూ అమ్మను గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ రోజుల్లో మహిళలు అని రంగాలలో ముందు ఉన్నారని వ్యవసాయం, వృత్తి నైపుణ్యం, పారిశ్రామిక, వ్యాపార రంగాలలో, కళలలో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని సమాజంలో మహిళలకు సమాన హక్కులు కల్పించడం జరిగిందని అలాగే రాజ్యాంగంలో కూడ మహిళలకు ఫండమెంటల్ రూల్స్, మహి ళల హక్కులు చట్టాలు రూపొందించి మహిళలకు సముచిత స్థానం కల్పించారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాశి నాగర్జున, రమాదేవి, జిల్లా మహిళా అధ్యక్షురాలు పూసోజు పద్మ, వెలుద వెంకటప్ప చారి, చందూరి జయప్రద, మోత్కూరు సమాచారం, అన్నపూర్ణమ్మ, బిక్షువమ్మ, రమ్య, నాగరాజు, బంగారపు శ్రీనివాస్, కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి :** వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి వారి ఆధ్వర్యంలో “అంతర్జాతీయ మహిళా దినోత్సవ” సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశానుసార ప్రకారము స్థానిక బాగాయాత్ హై స్కూల్ నందు వాసవి మహిళా ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం చేయబడింది మరియు వారికి క్లబ్ తరఫున చిరుకానుకలు ఇవ్వనైనది. ఇట్టి కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జీడిగం లక్ష్మయ్య, సెక్రెటరీ సుగ్గుల చంద్రశేఖర్, ట్రెజరర్ కొడితాల కరుణాసాగర్, ఉపాధ్యక్షుడు పద్మాల ప్రభాకర్, రీజియన్ చైర్మన్ తాటిపల్లి రవీందర్, జోన్ చైర్మన్ పోకల సోమన్న ,మాజీ సెక్రటరీ బల్లి సోమశేఖర్ క్లబ్బు కార్యవర్గ సభ్యులు పబ్బ వెంకట రామకృష్ణ, సముద్రాల వివేక్, రాచకొండ హరికృష్ణ , వాసవి వనిత సభ్యురాలు కే సునీత తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు కే సునీత, తల్లం పద్మ , జీడిగం శ్రీ వాణి, బెల్దే సునీత, తిప్పిరి శెట్టి సరిత, అన్విత కు సన్మాన చేయనైనది .

**భువనగిరి :** రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని స్థానిక మహిళా గిరిజన కళాశాల హాస్టల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ పట్టణ శాఖ చైర్మన్ వెల్లంకి పురుషోత్తం రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించి తమ స్థానాలకు చేరుకోవాలని వారి సందర్భంగా కోరారు. మహిళలు దేశ అభివృద్ధిలో అందరితో సమానంగా పాలుపంచుకొని దేశాన్ని అగ్రగామిగా నిలిచాలని వారన్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో భువనగిరిలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న డి.ఎల్లమ్మ,రిటైర్డ్ టీచర్ మరియమ్మ, అదేవిధంగా రెడ్ క్రాస్ సొసైటీలో సేవలు అందిస్తున్న రాంబాయిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ పట్టణ శాఖ వైస్ చైర్మన్ మల్లేష్, రెడ్ క్రాస్ సొసైటీ ఆన్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ సజావుద్దీన్, సిహెచ్ చంద్రశేఖర్, బండారు రవివర్ధన్, బాలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

**దేవరకొండ :** దేవరకొండ పట్టణం హనుమాన్ నగర్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి.డైరెక్టర్ రాజకుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత ముఖ్యమని సమాజంలో వారి యొక్క పాత్ర అమోఘం, అద్వితీయమని,కొనియాడారు.వారు ఇంటిని చక్క దిద్ది నట్లే సమాజాన్ని కూడా చక్కదిద్దుతారని ప్రతి రంగంలో వారి యొక్క పాత్ర ఉంటుందని చెప్పారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించారన్నారు. అదే విధంగా చట్టసభల్లో 50 శాతానికి పైగా ఇప్పుడున్న ప్రభుత్వాలు అవకాశాలు కల్పించినప్పుడే మహిళా సాధికారికత సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయిని లను సన్మానించారు.ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రాజకుమార్ రెడ్డి,ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ మహ్మద్ అన్వర్ హుస్సేన్,జకిరా, జయశ్రీ,హబీబా, ఉపాధ్యాయినిలు, తదితరులు పాల్గొన్నారు.

**వలిగొండ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుక కాదని మహిళ హక్కుల కోసం జరిగిన ఓ పోరాట స్ఫూర్తి అని ఆ స్ఫూర్తితో మహిళల హక్కులకై ఉద్యమించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు శనివారం వలిగొండ మండల కేంద్రంలోని పాత ఎమ్మార్వో కార్యాలయం ఆవరణలో గల కళాకారుల భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా “మహిళలపై జరుగుతున్న హింస-చట్టాల అమలుపై” జరిగిన సెమినార్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ ఆకాశంలో సగం అవనిలో సగం సమాజంలో సగం అన్నట్లు నేడు మహిళలున్నా 78 సంవత్సరాల స్వతంత్ర భారతంలో నేటికి రెండో పౌరులుగానేపరిగణించబడుతున్నారని మహిళల హక్కులకై మరింత ఉద్యమించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు నానాటికి లైంగిక వేధింపులు,యాసిడ్ దాడులు, పెరుగుతున్నాయన్నారు స్త్రీ లేనిదే జననం లేదు,స్త్రీ లేనిదే గమనం లేదు, స్త్రీ లేనిదే సృష్టిలో జీవం లేదు, స్త్రీ లేనిది అసలు సృష్టి లేదు అంటూ నిరంతరం చెబుతున్న ఆచరణలో మాత్రం అడుగడుగునా స్త్రీలపై అవమానం వివక్షత నేటికీ కొనసాగుతూనేఉన్నాయన్నారు భారత్లో ఎన్ సి ఆర్ బి అనే సంస్థ నివేదిక ప్రకారం బాలికలు మహిళలపై హింసకు సంబంధించిన కేసులు 4,28000 నమోదు అయ్యాయని అందులో 7.9% లైంగిక దాడి కేసులో ఉన్నాయని 21.8% భౌతిక దాడులు, 31.8% గృహింస కేసులు నమోదైనట్లు నివేదికలు తెలిపాయని గుర్తు చేశారు దేశవ్యాప్తంగా పోల్చుకున్నప్పుడు బిజెపి పాలిత రాష్ట్రాలుగా ఉన్న ఉత్తరప్రదేశ్ గుజరాత్ మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో మహిళలపై మరిన్ని దాడులు తీవ్రతరమవుతున్నాయని గుర్తు చేశారు మహిళలపై జరుగుతున్న దాడుల్ని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు మహిళలకు ఇచ్చిన హామీల్లో నెలకు 2500 రూపాయల హామీ అమలుకు నోచుకోవడం లేదని గ్యాస్ సబ్సిడీ సక్రమంగా జరగడం లేదని ఉచిత బస్సు పథకాన్ని పెట్టిన లగ్జరీ బస్సులను నడుపుతూ మహిళల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సెమినార్ కార్యక్రమానికి కర్నాటి మాత్స్యరాణి, శీలం ఇందిరా లు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో మండల నాయకులు కల్యూరి లక్ష్మమ్మ, గర్దాసు నర్మద, మెట్టు లక్ష్మమ్మ, దుబ్బలత, ములుపోజు కవిత, మాడుగుల కృష్ణవేణి, అపర్ణ,సిర్పంగి స్వప్న, గొలనుకొండ వరమ్మ,శామీనా బేగం,ద్యానబోయిన రేణుక,వేముల పద్మ, వరలక్ష్మి,బాసాని పద్మ, నర్సమ్మ, యాదమ్మ పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని



శనివారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గ్యార సందీప్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలోని మహిళా కార్మికులను ఘనంగా సన్మానించి వారికి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ సెగ్మెంట్ అధ్యక్షులు బద్దం వాసుదేవరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవకుమార్,యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ చేరాల సుధీర్ కుమార్,అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ భానుచందర్, జనరల్ సెక్రెటరీ మహేష్,ఎన్ ఎస్ యు ఐ టౌన్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్, నాయకులు కీర్తి సంజీవ,చెక్క చింటూ,శెట్టి మని, చేరాల మహేందర్,శివకుమార్,నరేష్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి నీటి సమస్యను తీర్చిన ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చోల్లేడు గ్రామంలో గ్రామ ప్రజలు మంచి నీళ్ళు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఇట్టి విషయం స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళారు.వెంటనే స్పందించిన ఎంఎల్ఏ గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా తన సొంత ఖర్చులతో గ్రామ ప్రజల కోసం,మహిళ కోసం మహిళ దినోత్సవం కానుకగా శుక్రవారం రాత్రి బోర్ ను వేయించారు.అట్టి బోర్ ఫుల్ గా పడటంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి,చోల్లేడు గ్రామశాఖ బూడిగాపాక రవి,మాజీ సర్పంచ్ లు ముప్ప రవీందర్ రెడ్డి, జనిగల మహేశ్వరి సైదులు,ఎంపీటీసీ వనం నిర్మల యాదయ్య, గ్రామా నాయకులు కదిరే లింగస్వామి, జనిగాల ముత్యాలు, కట్కూరి మహేష్, బూడిగాపాక నాగరాజు, బేరి కృష్ణయ్య తది తరులు పాల్గొన్నారు.

### పంతానికి పోతే ఒకరే గెలుస్తారు

# రాజీ పడితే ఇద్దరు గెలుస్తారు

## లోక్ అదాలత్‌తో డబ్బు, సమయం ఆదా

## సీనియర్ సివిల్ జడ్జి సురేష్

కోదాడ, మేజర్‌న్యూస్ : పంతాలు, పట్టింపులతో కక్షిదారులు డబ్బు సమయాన్ని వృధా చేసుకోవద్దని రాజీమార్గమే రాజమార్గమని సీనియర్ సివిల్ జడ్జి సురేష్, జూనియర్ సివిల్ జడ్జీ భవ్య అన్నారు. శనివారం కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో జాతీయ లోక్ అదాలత్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. కక్షిదారులు ఏళ్ల తరబడి కోర్టులు చుట్టూ తిరిగి పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని న్యాయశాఖ లోక్ అదాలత్ ఏర్పాటు చేస్తుందన్నారు. పంతాలకు పోతే గెలిచేది ఒక్కరే అని, రాజీ పడితే ఇద్దరు గెలుస్తారని, కక్షిదారులు కేసులను ఉపసంహరించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.ఆర్.కే మూర్తి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, సెక్రటరీ చింతకుంట్ల రామిరెడ్డి, ధనలక్ష్మి హేమలత రమాదేవి రజని బాదేదుర్గ శిల్పా సీనియర్ న్యాయవాదులు మేకల వెంకట్రావు పాలేటి నాగేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, ఉయ్యాల నరసయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.



సూర్య



# 50 ఏండ్లుగా లయోలా పాఠశాల విద్యను అందించడం అభినందనీయం





సూర్యాపేట రూరల్, మేజర్న్యూస్ : 50 ఏండ్లుగా లయోలా పాఠశాల విద్యను అందించడం అభినందనీయమని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం లయోలా స్కూల్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు 1975-2025 బ్యాచ్‌ల పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. చిన్ననాటి లయోలా పాఠశాలలో చదివిన మిత్రులు కలుసుకొని సంతోషాలు పంచుకోవడం ఎంతో సంతోషాన్నిస్తుందని తెలిపారు. బాల్యం నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకునేలా ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అన్నారు. లయోలా పాఠశాల ప్రారంభంలో గ్రామీణ ప్రాంతాల్లో డ్రాప్‌ఔట్స్ ఎక్కువగా ఉండేవని, మంచి విద్యను అందిస్తూ వివిధ రంగాల్లో ఎంతోమందిని స్థిరపడేలా పాఠశాల యాజమాన్యం చేసిన కృషి ఎనలేనిదన్నారు. విద్య అనేది విజ్ఞానాన్ని, వివేకాన్ని, మనిషిని, మేధావిగా, ఉన్నతమైన వ్యక్తులుగా ఉండేలా దోహదం చేస్తుందని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ సందర్భంగా మహిళలను ఘనంగా సన్మానించారు. ఆయా బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులు తమ తమ గురువులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. చిన్ననాటి మధురమైన క్షణాలను ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో లయోలా పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ లూయిదాస్, ప్రిన్సిపాల్ ఫాదర్ సునీల్, కోర్ కమిటి ప్రెసిడెంట్ ఆకారపు రమేష్, వైస్ ప్రెసిడెంట్ పుట్ట కిషోర్, సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ పారిశ్రామికవేత్త చలసాని శ్రీనివాసరావు, రాచర్ల కమలాకర్, లయోలా పాఠశాల గోల్డెన్ జూబ్లీ కోర్ కమిటి నాయకులు ఎం జావీర్ అమల్, జి కృపారావు, పి ఆనంద రావు, వెంకట్‌రెడ్డి, బానోత్ శ్రీధర్, ఎస్ శంకర్, వి సైదిరెడ్డి, బి పురుషోత్తం రెడ్డి, దేవరశెట్టి జనార్ధన్, సైదిరెడ్డి, మద్ది శ్రీనివాస్ యాదవ్, బూర శేఖర్, శ్రీధర్, పూర్వ విద్యార్థులు విద్యార్థిని, విద్యార్థులు వేలాది మంది పాల్గొన్నారు.

# స్వర్ణ గిరిలో శోభాయమానంగా శ్రీవారి వసంతోత్సవం



భువనగిరి, మేజర్న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటే శ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్ప మాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రంలో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు, పసుపు, సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్చారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పించారు. ఉదయం 10:30లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులు సమర్పించారు భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# నల్లగొండ టూ టౌన్ ఎస్ఐగా గుర్రం సైదులు




నల్లగొండ రూరల్, మేజర్న్యూస్ : నల్లగొండ పట్టణ టూ టౌన్ ఎస్ఐగా గుర్రం సైదులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల శాంతిభద్రతలు విషయంలో రక్షణగా ఉంటామన్నారు. శాంతి భద్రతల విషయంలో ప్రజలు పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఎస్పి, డిఎస్పి, సిఐ ఆదేశాల మేరకు తాను విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరిస్తానని అన్నారు గతంలో పనిచేసిన టూ టౌన్ ఎస్ఐ రావుల నాగరాజు నలగొండ హెడ్ క్వార్టర్స్‌కు బదిలీ అయ్యారు.

# సాగరమాత ఆలయంలో సమిష్టి దివ్యబలి పూజ నిర్వహణ

- ఆలయ విచారణ గురువులు, రెక్టర్ జోసఫ్ బాలసాగర్ ఆధ్వర్యంలో ప్రత్యేక దివ్యబలి పూజ నిర్వహణ

- తేరు ప్రదక్షిణ, బుర్రకథ, బైబిల్ నాటకం, కోలాటం నిర్వహణ

- 2వ రోజు వేడుకలకు భారీగా తరలివచ్చిన సాగరమాత భక్తులు



హాలియా, మేజర్న్యూస్ : నాగార్జునసాగర్ నియోజకవర్గ విజయపురిసౌత్లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సాగరమాత ఆలయంలో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. 2వ రోజు ఉత్సవాలకు తెలుగు రెండు రాష్ట్రాల నుంచి సాగరమాత భక్తులు భారీగా తరలివచ్చారు. స్థానిక ఆలయ విచారణ గురువులు, రెక్టర్ పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. 2వ రోజు ఆలయంలో గురు శ్రీ చిన్నబత్తిని కిరణ్ కుమార్, తుమ్మ కరుణాకర్ రెడ్డి, ఫామిశెట్టి బాలస్వామి, రాజు, రవికుమార్, అల్లం చిన్న శౌరెడ్డిల నేతృత్వంలో ప్రత్యేక దివ్య బలి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ విచారణ గురువులు, రెక్టర్ ఫామిశెట్టి జోసఫ్ బాలసాగర్ ఆధ్వర్యంలో సమిష్టి దివ్య బలి పూజ నిర్వహించారు. అనంతరం కొవ్వొత్తులతో తేరు ప్రదక్షిణ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం కోలాటం ప్రదర్శన, సాగర్ మాత మహిమలు బుర్రకథ, శిలువదారి బైబిల్ నాటకంను ఆలయంలో దిగ్విజయంగా నిర్వహించారు. సాగరమాత భక్తులు ఆయా ప్రాంతాల నుంచి ఆలయానికి విచ్చేసి వారి మొక్కుబడులు చెల్లించుకుని, దివ్య బలి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ టాప్ మెరిట్ సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

## ఎన్ఆర్ఆర్ వెంకటపతి ట్రస్ట్ చైర్మన్ వెంకటపతి

నల్లగొండ రూరల్, మేజర్న్యూస్ : ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం 2025టాప్ మెరిట్ సాధించిన పద్మశాలి విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వనున్నట్లు ఎన్ ఆర్ ఆర్ వి వెంకటపతి ట్రస్ట్ చైర్మన్ వెంకటపతి తెలిపారు శనివారం నల్గొండ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పద్మశాలి విద్యార్థుల విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు తమ ట్రస్టు ద్వారా ఎప్పటికీ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు టాప్ మెరిట్ సాధించిన విద్యార్థిని విద్యార్థులు టెలరేషన్ కార్డు జిరాక్స్ ఇంటర్ మార్కుల మెమో జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ మొబైల్ నెంబర్‌తో పాటు పూర్తి అడ్రస్‌తో అప్లై చేసుకోవాలని అన్నారు ఈ విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దొరికి లక్ష్మీనారాయణ ఎస్పిటి ఎల్ పి టి మార్కెట్ చైర్మన్ సిల్వర్ చంద్రయ్య ఎస్పిజి మార్కెట్ అధ్యక్షులు మిర్యాల సోమయ్య టీచర్ చిట్టిపోలు బిక్షమయ్య గజ్జి రంగనాయకులు కుకుడాల ఏడుకొండలు వల్ల కీర్తి శ్రీనివాస్ పున్న వీరేశం చిలుకూరు శ్రీనివాస్ రుద్ర లక్ష్మీనరసింహా నారాయణ చిలుకూరి శ్రీనివాస్ మత్యగిరి పాల్గొన్నారు.

